APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 26 జూన్ 2026 | సంపుటి : 17 | సంచిక : 285 | పేజీలు : 12 | వెల : 5/-




పాస్‌పోర్టు ఫీజులు భారీగా పెంచిన కేంద్రం 2 లో..

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## ఫీజు బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు

బకాయిలపై ప్రభుత్వానికి హైకోర్టు ప్రశ్న.. ప్రైవేట్ యాజమాన్యాలకు స్వల్ప ఊరట

తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు స్వల్ప ఊరట లభించింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయొద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 9లోని కొన్ని నిబంధనలపై హైకోర్టు స్టే విధించింది. మంగళవారం వరకు స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. 2 లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై విచారణ

- స్పీకర్ తీర్పు కాపీలను సమర్పించాలని హైకోర్టు ఆదేశం

2 లో..



పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది.





# గతం గతః

### గతాన్ని మరిచిపోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

### ఇకముందు మిమ్ములను బాగా చూసుకుంటా

### వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే.. కార్యకర్తలకు కెటిఆర్ భరోసా

**వికారాబాద్, నీలగిరివార్త :**

వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా..అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని ప్రార్థిస్తున్నానని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో లాగా చిన్నచిన్న పొరపాట్లు జరుగకుండా చూసుకుంటమని నేను మీకు మాటిస్తున్నానన్నారు. వాస్తవానికి మొత్తం ప్రభుత్వం మీద దృష్టి పెట్టినం.. పార్టీ మీద ఎక్కువ దృష్టి పెట్టలేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంసారం కాబట్టి పునాది గట్టిగా పడాలి అని.. మన రాష్ట్రం నవ్వే వాళ్ళ ముందు జారిపడొద్దని.. మీకు పరిపాలన చేతనైతదా అన్నోళ్లను నోళ్లు మూయించాలే.. మంచిగా నడిపించాలని ఆలోచన చేసాం తప్ప వేరే ఆలోచన చేయలేదని అన్నారు. ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత

మిగతా 2వ పేజీలో..



## సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

- ఇది రాజ్యాంగబద్ధ ప్రక్రియ మాత్రమే
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాజ్యాంగబద్ధమైన సర్ పక్రియను రాజకీయం చేయొద్దని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'సర్ పక్రియ ఒక చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన పక్రియ మాత్రమేనని, దీనిని ఏ ఒక్కరూ రాజకీయ కోణంలో చూడకూడదన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దేశవ్యాప్తంగా జరిగే ఒక నిరంతర పక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ

మిగతా 2వ పేజీలో..

## జల వివాదాలను పరిష్కరించుకుందాం

- పంచాయితీలు కాదు... పరిష్కారాలు ముఖ్యం
- తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి
- మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి
- కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి
- తుంగభద్రలో 15 టీఎంసిలకు 5 టీఎంసిలే అందుతున్నాయి
- మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



**బళ్లారి, నీలగిరివార్త :**

తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పని చేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో

మిగతా 2వ పేజీలో..

## కర్నాటక ప్రాజెక్టులతో మరణశాసనమే

- పాలమూరుకు చుక్కనీరు కూడా రాదు
- మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ ఆందోళన



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :**

కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు మరణ శాసనం కానుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆర్డీఎస్‌పై కృష్ణ పరివాహక ప్రాంతంలో ఆయా ప్రాంత రైతులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. తాము మాట్లాడుతున్నది అవాస్తవం కాదని అన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్ల ఎత్తివేతకు హెలికాప్టర్‌లో వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అక్రమా ప్రాజెక్టులు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఆర్డీఎస్‌కు వంద మీటర్ల దూరంలోనే కర్ణాటక ప్రభుత్వం లిఫ్ట్ పనులు మొదలు పెట్టిందని, వీటితోపాటు మరో రెండు రోడ్ కమ్ బ్యారేజులు కడుతుందని ఆరోపించారు. చంద్రబాబు గుండ్రేవుల వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్‌కు ప్రణాళిక తయారు చేశారని వెల్లడించారు. వీటి వల్ల తుంగభద్ర నీరు శ్రీశైలంకు శాశ్వతంగా రావని

మిగతా 2వ పేజీలో..

## పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఇళ్లు

- క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లు
- జూన్ 28లోగా లొకేషన్ల ఖరారు
- జూలై మొదటి వారంలో బ్రోచర్
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ కల నెరవేర్చే క్రమంలో వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు అత్యంత సమీపంలోనే క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల ఉపాధి, పిల్లల చదువు, కుటుంబ జీవన వ్యవస్థ దెబ్బతినకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని వారు నివశిస్తున్న ప్రాంతాలలోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో

మిగతా 2వ పేజీలో..

## ప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

- కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ప్రారంభం
- రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులే కీలకం
- అందుకే వారి సంక్షేమానికి పెద్దపీట
- రాష్ట్రాభివృద్ధి కోసం ఉద్యోగులు కష్టపడాలి
- పన్నులు ఎగవేసే వారిని పట్టుకని వసూలు చేయాలి
- రవీంద్రభారతి వేదికగా పథకం ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ రూ. 1 కోటి ప్రమాద బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడంలో ఉద్యోగులదే కీలక పాత్ర అని సీఎం పేర్కొన్నారు. ఉద్యోగుల భద్రత, వారి కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో బీమా పథకాన్ని గురువారం సాయంత్రం సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ, ప్రమాద బీమా పథకాన్ని తొలిసారిగా సింగరేణిలో ప్రారంభించామన్నారు. 45 మంది కార్మికుల కుటుంబాలకు బీమా సాయం అందించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినేనని,


మిగతా 2వ పేజీలో..



## పశ్చిమాసియాలో నెలకొంటున్న శాంతి

- ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్లో సానుకూల పరిస్థితి
- 72.28 డాలర్లకు పడిపోయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర
- బంగారం ధరలు కూడా భారీగా తగ్గుతున్నట్లు అంచనా

2 లో..



## 27న భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం


- ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు
- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

2 లో..

## నల్లగొండలో నలుగురి అనుమానాస్పద మృతి కేసు

పోలీసుల అదుపులో ఆరుగురు సుపారీ హంతకులు ?

2 లో..



## ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు అంకురార్పణ

- ఈ ఏడాది 'పంచముఖ సంకటహర మహాగణపతి'
- నిర్జల ఏకాదశి పర్వదినంతో కర్రపూజ నిర్వహణ

ఖైరతాబాద్ బడా గణేశుడి ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు మొదలయ్యాయి. హైదరాబాద్ నగరంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహా గణపతి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. 2 లో..

## ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

- అభివృద్ధిని ఓర్వలేకపోతున్న బావాబామ్మర్దులు
- ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళుతున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ బస్సు యాత్రలు సిగ్గుచేటు

- లంబాడాలను ఎస్టీల నుంచి తొలగించే కుట్ర
- లంబాడాలకు, ఆదివాసీలకు మధ్య చిచ్చు పెట్టే యత్నం
- సిఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి సత్యవతి రాథోడ్ విమర్శలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

ఎస్టీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ బస్సు యాత్రలు చేయడం సిగ్గుచేటని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని రేవంత్ రెడ్డి ఆదివాసీలతో సుప్రీంకోర్టులో కేసు వేయించారు. లంబాడాలకు, ఆదివాసీలకు మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి లంబాడాలు కర్రు కాల్చి వాతలు పెట్టడం ఖాయమన్నారు. ఇకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. అంగన్‌వాడీల రిక్రూట్ మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపింది అని మాజీ మంత్రి విమర్శించారు. గురువారం ఆమె తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అంగన్ వాడీలను

మిగతా 2వ పేజీలో..

neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 26 శుక్రవారం జూన్ 2026 సంపుటి : 23 సంచిక :284 పేజీలు 12 వెల : 5/-

## ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

- పదివేల కోట్లు నష్టం వచ్చినా పంటలు కొనుగోలు చేశాం
- సిఎం సభావేదికను పరిశీలించిన మంత్రి తుమ్మల




ఖమ్మం,జూన్25నీలగిరి వార్త :

ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పా రు. జులై నెలలోనే రైతులకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలి పారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాం గానికి అందజేశామని వెల్లడించారు.



# జల వివాదాలను... పరిష్కరించుకుందాం...

- పంచాయితీలు కాదు...పరిష్కారాలు ముఖ్యం
- తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి
- మూడు రాష్టాలపరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి
- కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి
- తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి
- మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



02



# తుంగభద్రానదికి 33 కొత్తగేట్లు...

- రూ.51 కోట్లతో 33 కొత్త గేట్ల ఏర్పాటు
- మూడు సిఎంలు కలిసి ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి పాటిల్
- ఒకేవేదికపై డికె, చంద్రబాబు, రేవంత్

బళ్లారి,జూన్25నీలగిరి వార్త :

కర్ణాటకలోని హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు కొత్త గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని నూతన గేట్లను ప్రారంభించారు. 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో ఆ ప్రాజెక్టును పరిశీలించిన నిపుణుల కమిటీ సూచనతో రూ.51 కోట్లతో 33 కొత్త గేట్లను అమర్చారు. ఈ కార్యక్రమంలో మూడు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. రూ.51కోట్లతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన 33 కొత్త స్పిల్ వే గేట్లను ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, శివకుమార్ కలసి ప్రారంభిండం విశేషం. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం విజయనగర జిల్లా హోసపేటలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రులు వెళ్లారు. అంతకుముందు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొప్పల్ జిల్లా మునీరాబాద్‌లోని ఆడిటోరియంలో భేటీ అయ్యారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. తొలుత చంద్రబాబు, డీకే శివకుమార్ భేటీ అవ్వగా.. సమావేశానికి రేవంత్ రెడ్డి 15 నిమిషాలు ఆలస్యంగా వెళ్లారు. అనంతరం ముగ్గురు సీఎంలు, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నీటి సమస్యలపై కీలక చర్చలు జరిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి గేట్ల ప్రారంభోత్సవానికి వెళ్లారు.



## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

- కాంగ్రెస్ క్యాడర్ బూత్ విడిచి వెళ్లవద్దు
- ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జూన్25నీలగిరి వార్త

సర్‌పై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

...మిగతా 2 లో...

## ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

- అభివృద్ధిని ఓర్వేలకపోతున్న బావాబామ్మర్దులు
- ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్



హైదరాబాద్,జూన్25నీలగిరి వార్త

ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.




- 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు
- నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు
- ప్రాథమిక సమచారం మేరకు 32 మంది మృతి
- దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు
- అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్

కారకాస్,జూన్25నీలగిరి వార్త :

వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది.

...మిగతా 2 లో...



## వెనిజువెలాకు మోడీ ఆపన్నహస్తం


- సాయం అందిస్తామని ప్రకటన
- సాయం కోసం సిద్ధంగా ఉన్నామన్న ట్రంప్

న్యూఢిల్లీ,జూన్25నీలగిరి వార్త :

వెనెజువెలాలో సంభవించిన వరుస భూకంపాలతో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ఇప్పటివరకు 32 మంది ప్రాణాలు కోల్పోగా.. 700 వరకు గాయపడ్డారని తాత్కా లిక అధ్య క్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ వెల్లడించారు.

# వరుస భూకంపాలను డబ్లెట్ అంటారు

- ఒకేరోజు పలు దేశాల్లో ప్రకంపనలు
- కాలిఫోర్నియా, జపాన్, పుల్వామాలోనూ ప్రకంపనలు



న్యూఢిల్లీ,జూన్25నీలగిరి వార్త :

వెనెజువెలా దేశం శతాబ్దకాలంలో ఎన్నడూ చూడని ప్రకృతి విపత్తును చవిచూసింది. వెనువెంటనే రెండు శక్తిమంతమైన భూకం పాలతో ఉక్కిరిబిక్కిరైంది. తొలి భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.1గా నమోదు కాగా, రెండోది మరింత తీవ్రత (7.5)తో వచ్చింది. అదే సమయంలో కొంచెం అటూ ఇటుగా అమెరికాలోని కాలిఫోర్నియాలో (5.6), జపాన్ (7.2)లోనూ భూకంపాలు వచ్చాయి. ప్రపంచంలో ఒకే రోజు ఇలా వేర్వేరు చోట్ల పుడమి ఉగ్రరూపం దాల్చ డంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

...మిగతా 2 లో...



## గతాన్ని మరచి పోండి..

### అలాంటి పొరపాట్లు జరగవు

- ఇకముందు మిమ్ములను బాగా చూసుకుంటా
- వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అంటూ..కార్యకర్తలకు కెటిఆర్ భరోసా

వికారాబాద్,జూన్25(నీలగిరి వార్త :

వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీా ఉకుంటా..అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని ప్రార్థిస్తున్నానని అన్నారు.

...మిగతా 2 లో...

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడిగా సిరిపోతు శ్రీరాములు ప్రమాణ స్వీకారం

**దేవరకొండ నీలగిరి వార్త**

అయ్యప్ప స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం దేవాలయంలో జరిగింది. దేవరకొండ పట్టణానికి చెందిన సిరిపోతు శ్రీరాములు అయ్యప్ప స్వామి దేవాలయ నూతన పాలకవర్గానికి ఉపాధ్యక్షులుగా నియామకమై ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఉపాధ్యక్షులుగా దేవాలయ కమిటీ నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం పరుస్తూ గతంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయానికి అధ్యక్షులుగా పని చేసిన అనుభవాన్ని గుర్తించి తనకు తనపై నమ్మకంతో ఉపాధ్యక్షులుగా నియామకం చేయడం జరిగిందని తెలిపారు. తాను దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. సిరి పోతు శ్రీరాములును సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన చిలువేరు కాశీనాథ్ ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ట్రస్టు సభ్యులు దేవరకొండ మాజీ సర్పంచ్ పద్మశాలి నిత్య అన్నదాన సత్రాల మార్గదర్శకులు లాయర్ కాశీనాథ్ మాట్లాడుతూశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సిరిపోతు శ్రీరాములు కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి సేవలు అందించాలని ఆయన కొనియాడారు.



# ఎస్ ఐ ఆర్ నమోదు ప్రక్రియను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) నమోదు ప్రక్రియను మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయి నాయకుడు,కార్యకర్త బాధ్యతాయుతంగా పాల్గొని అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు.బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు స్వచ్ఛమైన,సమగ్ర ఓటర్ల జాబితానే పునాదని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు.



# దేవరకొండ 20వ వార్డులో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ప్రారంభం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20వ వార్డులో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ( 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్') కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు గురువారం అధికారికంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణలు మరియు ఇతర మార్పుల కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ప్రజలందరూ వారికి పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఓటరు జాబితాలో అర్హులైన వారందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఏవైనా తప్పులుంటే సరిదిద్దుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బూత్ లెవల్ ఆఫీసర్లు లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 'ఈగల్ ఫోర్స్' గుర్తింపు పొందిన క్లౌడ్ ఫోటోగ్రఫర్ యూనస్ ఫర్హాన్

**దేవరకొండ నీలగిరి వార్త**




తెలంగాణను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోన్న తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ప్రత్యేక విభాగం 'ఈగల్ ఫోర్స్' , సామాజిక కార్యకర్త మరియు క్లౌడ్ ఫోటోగ్రఫర్ యూనస్ ఫర్హాన్ సేవలను అధికారికంగా గుర్తించింది.యూనస్ ఫర్హాన్ గత కొన్నేళ్లుగా తనదైన శైలిలో 'మేఘ సందేశం' ద్వారా వినూత్న అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తూ, డ్రగ్స్ వల్ల మానవ జీవితం ఎలా నాశనమవుతుందో విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరిస్తున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు పర్యావరణ పరిరక్షణ, మానవతా విలువలు, జంతు సంరక్షణ మరియు మత్స్య రంగం వంటి పలు సామాజిక అంశాలపై ఆయన చేస్తున్న కృషి అభినందనీయం.?జూన్ 26వ తేదీని 'అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం'గా జరుపుకుంటున్న నేపథ్యంలో, యూనస్ ఫర్హాన్ రూపొందించిన 'క్లౌడ్ యాంటీ డ్రగ్స్ మెసేజ్' పోస్టర్‌ను ఈగల్ ఫోర్స్ డైరెక్టర్, ఐపీఎస్ అధికారి సందీప్ శాండిల్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనస్ ఫర్హాన్‌కు ఆయన అధికారిక గుర్తింపు లేఖను అందజేశారు.?ఈ గౌరవంపై స్పందించిన యూనస్ ఫర్హాన్, తన ప్రయాణంలో వెన్నంటి ప్రోత్సహిస్తున్న ఈగల్ ఫోర్స్ ఆఫీసర్ శ్రీనివాస్ కి, స్టాఫ్ ఆఫీసర్లకు మరియు డైరెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తాను సేకరించిన ఈ యాంటీ డ్రగ్స్ సంబంధిత మేఘాల చిత్రాలను దేశీయంగానే కాకుండా, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల్లో కూడా ప్రదర్శించి అవగాహన కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు.

# దేవరకొండలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభం

## ఆర్డీవో పద్మప్రియ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ( 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ) ప్రక్రియను ఆర్డీవో పద్మప్రియ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. పట్టణంలోని 16వ వార్డులో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆమె, ఓటర్ల నమోదు ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.?ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి, ఎన్యుమరేషన్ ఫారమ్‌లను అందజేస్తారని వెల్లడించారు. ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు, సవరణలు చేసుకునేందుకు ఈ ఫారమ్‌లను నింపి సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంజీవ్ కుమార్, వార్డు కౌన్సిలర్ రుప్ల నాయక్, నాయకులు పున్న వెంకటేష్, రైస్, రవికుమార్, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గొట్టిముక్కల గ్రామంలో సమగ్ర సవరణ ఓటర్ జాబితా అందజేత

## హాజరైన దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్

**దేవరకొండ నీలగిరి వార్త**

గొట్టిముక్కల గ్రామములో (సర్ )సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా.. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారుపాకుల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో గొట్టిముక్కులలో ఈ యొక్క కార్యక్రమంలో ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి హాజరైన వారు దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి అంజి, బచ్చుమోని కోటి యాదవ్,లావుడి లింగా, గొట్టిముక్కల గ్రామ సర్పంచ్ ఎరుకల పార్వతి వెంకటేష్ గౌడ్,ఉప సర్పంచ్ మాచర్ల వెంకటయ్య, మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న మాజీ సర్పంచ్ లు మాజీ వార్డు సభ్యులు, ప్రస్తుతం వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు , యువకులు బి ఎల్ ఓ కుక్కముడి పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు



# దేవరకొండ ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ టీచర్ మరియు హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీడీపీఓ , సీనియర్ అసిస్టెంట్ హిమవర్ధన్, మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు

**.ముఖ్య వివరాలు:**

ఖాళీల వివరాలు: మొత్తం 25 అంగన్వాడీ టీచర్ పోస్టులు మరియు 71 అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడమైనది.?దరఖాస్తు ప్రక్రియ: అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 27 తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
అభ్యర్థి సంబంధిత అంగన్వాడీ కేంద్ర పరిధిలోని (రూరల్ అయితే గ్రామపంచాయితీ, అర్బన్ అయితే వార్డు) స్థానికురాలై ఉండాలి.విద్యార్హత: ఇంటర్మీడియట్ (10o2) ఉత్తీర్ణులై ఉండాలి.?వయోపరిమితి: నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.?ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి మరియు స్థానిక మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

**దరఖాస్తు గడువు:**

అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మరియు అవసరమైన ధృవపత్రాల స్కాన్ కాపీలను 10-07-2026 సాయంత్రం 5:00 గంటల లోపు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలి.



# ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియలో భాగస్వాములు కావాలి:

## డా. దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

కొండమల్లెపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామంలో నిర్వహించిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు మరియు పిఏసిఎస్ ఛైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు నమోదు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం పారదర్శకంగా జరగడంపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు.
?ఈ కార్యక్రమంలో చింతకుంట్ల గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ శవ్వ వెంకటయ్య, స్థానిక నాయకులు పంది నగేష్, పంది సాయిలు, దాసరి ఆంజనేయులు, ఎడ్ల మాణిక్యం తదితరులు పాల్గొన్నారు. అలాగే, గ్రామ కార్యదర్శులు మరియు బీఎల్ఓ సిబ్బంది సంతోష, మానెమ్మ, సరస్వతి పాల్గొని ప్రక్రియలో తమ వంతు సహకారాన్ని అందించారు.



# జర్నలిస్టుల సేవలు అభినందనీయం: దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**దేవరకొండ నీలగిరి వార్త**

సమాజంలో జరుగుతున్న మార్పులను, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. గురువారం దేవరకొండలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులను ఆయన ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ, "జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తి, అట్టడుగు వర్గాల గొంతుకగా నిలుస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తున్న జర్నలిస్టుల కృషి అభినందనీయం. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన పత్రికా రంగం పటిష్టంగా ఉండాలి. జర్నలిస్టులకు పార్టీ తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుంది" అని తెలిపారు.?తమను గుర్తించి సన్మానించినందుకు జర్నలిస్టులు మండల కాంగ్రెస్ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్‌లో విలువైన ప్రభుత్వ భూమికి రెవెన్యూ అధికారుల ఫెన్సింగ్

## ప్రభుత్వ స్థలాన్ని రక్షించిన అధికారులకు అభినందనలు

### నల్ల జయశంకర్ గౌడ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**


కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పెదబషీర్‌బాద్ గ్రామం, సర్వే నెం. 23లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని రక్షించేందుకు రెవెన్యూ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయడంపై నల్ల జయశంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుమారు రూ.100 కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవడం స్వాగతించదగ్గ విషయమన్నారు. గత 15 నెలలుగా ఈ ప్రాంతంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం తాము నిరంతరం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని కోరుతూ వివిధ స్థాయిల్లో ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. మార్చి 2026లో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ (ఎంఆర్వో) హైడ్రాకు లేఖ రాయడం, అలాగే ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణ ప్రయత్నాలపై అదనపు కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ ఫిర్యాదుల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ ఎంఆర్వో రాజేష్ ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని గుర్తించి, ఈరోజు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, గత 15 నెలలుగా పలుమార్లు ఎంఆర్వో, కలెక్టర్ కార్యాలయాలకు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టడం




సంతోషకరమన్నారు. అలాగే, స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు, మిగిలిన స్థలాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా, కుత్బుల్లాపూర్ ప్రాంతంలో గతంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బలరాం, ఎల్లస్వామి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో నిర్వహించిన ఎస్టీ రిజర్వేషన్ల స్వర్ణోత్సవ బస్సు యాత్ర





## పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్


**దేవరకొండ నీలగిరి వార్త**

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో గిరిజనులు, ఎరుకలు, యానాది తెగలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఎస్టీ రిజర్వేషన్ల స్వర్ణోత్సవ బస్సు యాత్ర కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు రాష్ట్రంలోని గిరిజన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఎస్టీ రిజర్వేషన్లు కీలక మలుపుగా నిలిచాయని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేసిన కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్రను గుర్తు చేశారు. గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గిరిజన సమాజం సాధించిన విజయాలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించే దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని పునిచ్చారు. గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గిరిజన యువత పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

# చండూరుకు రూ.15 కోట్ల అభివృద్ధి వరం





## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## 20 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల మంజూరి

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 25:**

చండూరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజలకు అవసరమైన సౌకర్యాల విస్తరణ కోసం చేపట్టనున్న పనులను ప్రారంభించారు. అనంతరం సెంట్రల్ డివైడర్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తదనంతరం చండూరు మార్కెట్ యార్డ్‌లో రూ.1.25 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ కమిటీ నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే భవన నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. రైతులు, వ్యాపారులకు ఉపయోగపడే విధంగా ఆధునిక సౌకర్యాలతో కార్యాలయ భవనాన్ని నిర్మించాలని ఆదేశించారు. అదే కార్యక్రమంలో మండలంలోని 8 గ్రామాలకు చెందిన 20 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల మంజూరి పత్రాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం చేతుల మీదుగా అందజేశారు. సొంత ఇంటి కల నెరవేరబోతున్న ఆనందంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే సంకల్పంతో ఇందిరమ్మ గృహాల పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ చండూరు ప్రాంతాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రగతి నగర్ కూరగాయల మార్కెట్ అంశంపై కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసిన మార్కెట్ యాజమాన్యం

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రగతి నగర్ కూరగాయల మార్కెట్ యాజమాన్యం మరియు స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి మార్కెట్ నిర్వహణపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రస్తుతం మార్కెట్ నిర్వహిస్తున్న ప్రాంతంలో పెద్దగా ట్రాఫిక్ సమస్యలు లేవని, ప్రగతి స్కూల్ మెయిన్ రోడ్ వద్ద మార్కెట్ నిర్వహిస్తే ట్రాఫిక్ మరియు ప్రమాదాల అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రత, వ్యాపారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే మార్కెట్ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ భాయ్, ప్రశాంత్, ఆంజనేయులు, కృష్ణ రెడ్డి, భాస్కర్, మాణిక్యం, చిన్న ఆంజప్ప, బురాన్, లాల్ మొహమ్మద్, జహంగీర్, లక్ష్మి, నాగ లక్ష్మి, కుమారి, రాము, మహాలక్ష్మి, మేరి కుమారి పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి తన కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నాడు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మికులు, అలాగే ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు,నియోజకవర్గ నాయకులు, మీడియా మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి కార్మికులు, మరియు మీడియా మిత్రులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... స్థానిక కార్మికులు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే కార్మిక నాయకుడు రవి ఎలప్పుడు కార్మికులకు కష్టమొచ్చిన నేనున్నా అంటూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేదాకా వురుకునే ప్రసక్తే లేదని ముందుండి మా కార్మికుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న రవి కి మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు అని తెలిపారు.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...




## నల్ల పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్


**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని గాజులరామారం సర్కిల్ పోచమ్మ బస్తి లో ఉన్న నల్ల పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారి కళ్యాణం సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ఆ పోచమ్మ తల్లి కృపా కటాక్షాలు, ఆశీర్వచనలు ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు, ఇంత ఘనంగా నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చి రెడ్డి మరియు లయ కమిటీ సభ్యులు గోపాల్ గౌడ్, సంధ్య, మహేందర్ రెడ్డి, పూలమ్మ, సుగ్రీవుడు, శ్రీకాంత్, మహేందర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జేఎన్టీయూ ఉద్యోగి బొబ్బిలి శ్రీనివాస్ మృతి

**నీలగిరి వార్తా, జూన్ 25:**



అందరితో కలుపుగోలుగా వ్యవహరించే బొబ్బిలి శ్రీనివాస్ (57) మృతి మంథని పట్టణంలో అందర్నీ కలచివేసింది. ప్రస్తుతం జేఎన్టీయూలో విధులు నిర్వహిస్తున్న బొబ్బిలి (గట్టు) శ్రీనివాస్ మృతి చెందిన సంఘటన చాలా బాధాకరమని తోటి ఉద్యోగులు, స్నేహితులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మంథనిలోని ఏ దేవాలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమం, భజన కార్యక్రమం జరిగిన శ్రీనివాస్ హాజరవుతుండేవారు. మంచిరూడా లండన్ లో ఉన్నత విద్యను అభ్యసించి ఈ మధ్యనే మంథని కి వచ్చాడు. పిల్లలు పూర్తిస్థాయిలో స్థిరపడి సంతోషంగా ఉంటున్న సమయంలో అకస్మాత్తుగా శ్రీనివాస్ మరణించడం వారి కుటుంబ సభ్యులనే కాకుండా అందరినీ ఎంతో కలిసివేసింది. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని అతని శ్రేయోభిలాషులు కోరుతున్నారు.

## సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జూన్ 24 :**

సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు మండలం గుంతబాసుపల్లి గ్రామంలో శ్యామలమ్మ చంద్రయ్య గౌడ్, ఐనెల్లి గ్రామంలో ప్రమీలమ్మ వెంకటప్ప, వడ్డే మల్లమ్మ, గౌతపూర్ గ్రామంలో రస్నం ఇంద్రజాల చంద్రశేఖర్ రెడ్డి ల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. తమ సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వ పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.



## వినాయక్ నగర్ ఆర్‌యూబీ నిర్మాణంపై ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి నియోజకవర్గంలోని వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో ప్రతిపాదించిన ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణంపై స్థానిక కాలనీవాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌యూబీ నిర్మాణం కోసం అధికారులు మార్కింగ్ చేపట్టడంతో పలువురు తమ ఇళ్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్‌యూబీ నిర్మాణం అమలైతే ఇప్పటికే ఇరుకుగా ఉన్న కాలనీ రోడ్లు మరింత ఇరుకుగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని స్థానికులు తెలిపారు. అలాగే గోడల నిర్మాణం కారణంగా అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం కాలనీలోకి ప్రవేశించలేని పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమస్యను కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటలాజేందర్‌ను కలిసి సమస్యను వివరించేలా బాధితులకు అవకాశం కల్పించారు.కాలనీవాసుల సమస్యలను శ్రద్ధగా విన్న ఎంపీ ఈటల రాజేందర్ వెంటనే స్పందించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత డీజీఎం అధికారులతో చర్చించి ప్రజలకు అనుకూలంగా పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహేశ్వరి, వీరేశం, సుధాకర్, శ్రీనివాస గుప్తా, శ్రీధర్ బాబు, రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు,జూన్ 24 :**

ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. యాలాల్ మండలం జక్కేపల్లి లోని బూత్ నంబర్ 205 లో గురువారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారుల ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు ఓటర్లకు అందజేశారు.అర్హత కలిగిన ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను సరిచూసుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు లేదా తొలగింపులకు సంబంధించి ఫారాలను సక్రమంగా నింపి అధికారులకు అందించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, బి ఎల్ఓ షమీ బేగం, బి ఎల్ఏ రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, మండల అధ్యక్షులు మహిపాల్, అమృతప్ప, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## త్రాగు నీరు లీకేజీ అయి డ్రైనేజ్ లో కలుస్తున్నా పట్టించుకోరా.

### జగద్గిరిగుట్ట, లో ముక్దుం నగర్, పోలాల బస్తీ చౌరస్తాలో అధికారుల నిర్లక్ష్యం

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

జగద్గిరిగుట్ట, లో ముక్దుం నగర్, పోలాల బస్తీ చౌరస్తా లో త్రాగు నీటి లైను లీకు అయ్యి డ్రైనేజీ లైన్ తో కలుస్తున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. ఈమెరకు మురికి నీటి సమస్య గురించి మరియు వాటర్ వర్క్,శానిటేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించు కున్న పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం స్థలంలో ఉన్నటువంటి యోగ పాఠశాల కాంపౌండ్ వాల్ ప్రక్కన నుండి త్రాగు నీరు లీకేజీ అయి అందులో ఉన్న డ్రైనేజ్ లో కలిసి గత కొంత కాలంగా శ్రీ శివ సీత రామాంజనేయ టెంపుల్ ముందు నుండి ముక్దుం నగర్ చౌరస్తా వరకు సెల యేరు లాగా పారుతూ నే ఉంది. ఇంకా చెప్పాలంటే డ్రైనేజ్ సమస్య అయితే మెయిన్ రోడ్ నుండి మొదలుకుంటే అన్ని గల్లి లు పొంగి పొర్లుతున్నాయి, దీనికి ఎన్ని సార్లు వారికి కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోక పోవడం , లో వారి ఆంతర్యమేమిటో ,అర్థం కావటం లేదని స్థానిక ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.డ్రైనేజ్ నీరు వలన పాద చారులకు, మరియు వాహనాలు స్కిడ్ ఐ పడుతున్నారు ఈ ద్వారా సమస్య కు సంబంధించిన అధికారులు స్పందించి ఈ లీకేజీ నీ అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.





## స్పెషల్ ఇంటెన్స్యు రివిజన్ (సర్) ఓటు మ్యాపింగ్ నీ పరిశీలించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఓటరు సవరణ జాబితా కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ ఉప కమిషనర్ వెంకటరమణ తో కలిసి ఓటు మ్యాపింగ్ నీ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్ఓ లు ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అదేవిధంగా నకిలీ ఓట్లను తొలగించాలని కృషి చేయాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరూ బిఎల్వోల నుండి ఎమ్యునరేషన్ ఫామ్ను తీసుకొని తమ వివరాలను నమోదు చేసి ఓటు హక్కును పొందాలని అదేవిధంగా, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటు హక్కును ఈ కార్యక్రమంలో పొందవచ్చు అని తెలియజేశారు, స్థానిక ఓటర్లు బిఎల్ఓ లకు సహకరిస్తూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాజులరామారం ఉప కమిషనర్ వెంకటరమణ మరియు బూత్ లెవెల్ ఆఫీసర్లు మరియు కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, తోసిపు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

షాద్ నగర్ నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ వివాహ వేడుకలలో సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పత్రాలను అందజేసిన జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ జగన్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్**

చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎల్వోసీ పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 126 జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్పకు చెందిన కె.సుజాతమ్మ భర్త కె. మాధవ స్వామి, అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్వోసీ మంజూరు చేయించగా జగద్గిరిగుట్ట డివిజన్ కు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు బాధిత లబ్దిదారులకు రూ. 1,10,000/- (లక్ష పదివేలు) రూపాయల విలువ గల ఎల్వోసీ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజల ఆరోగ్య భద్రత, సంక్షేమం కోసం అలోచించి అనునిత్యం పనిచేసే నాయకులు మన ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎల్పి విప్ కేపీ.వివేకానంద్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బాబు గౌడ్, నర్సింహా రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సహాయం అందుకున్న చేతులతో పట్టా అందుకున్న వేళ

### ఎంబిబిఎస్ అందుకున్న విద్యార్థి ని చూస్తే చాలా ఆనందంగా ఉంది

### సొంటిరెడ్డి పున్నారెడ్డి

### ఎంబిబిఎస్ చదవాలనే పేద విద్యార్థి కి అండగా శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్

**నీలగిరి వార్త కుత్బుల్లాపూ:**

రమేష్ అనే పేద విద్యార్థి ఎంబిబిఎస్ చదవాలనే కోరికను శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి నెరవేర్చారు.దాదాపుగా 5 లక్షల రూపాయల ఖర్చుతో పేద విద్యార్థి ఎంబిబిఎస్ పూర్తి చేయడానికి సహాయం అందించారు. రమేష్ ది నిరుపేద కుటుంబం. ఇతను చదువులో బాగా రాణిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. దీంతో ఇతను ఎంబిబిఎస్ చదవాలన ఆశను వదులుకునే ప్రయత్నంలో ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి విషయం తెలుసుకొని రమేష్ ను ట్రస్టు ద్వారా దత్తత తీసుకున్నాడు. ఐదు సంవత్సరాల పాటు సొంత ఖర్చులతో చదివించడంతో ప్రస్తుతం అతను ఎంబిబిఎస్ పొంది, బుధవారం పున్నారెడ్డి ఆశీర్వాదం తీస్తున్నాడు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చదువుకునే పేద విద్యార్థికి తన వంతు సహాయంగా ప్రతి నెలలో వచ్చే వేతనంలో కొంత అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ తాను చేసిన చిన్న సహాయం వల్ల కొందరి జీవితం లో గొప్ప ఫలితాలు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రానున్న కాలంలో ఈ శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.






# బండ్లగూడలో ఘనంగా ఉచిత చీరల పంపిణీ:

## లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందం!

**హైమద్ కూడా నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం బండ్లగూడలో అత్యంత ఘనంగా నిర్వహించారు. అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయానికి చెందిన అర్హులైన పేద మహిళా లబ్ధిదారులందరికీ ఈ పథకం కింద చీరలను అందజేశారు. స్థానిక మహిళా నాయకురాలు అనురాధ ప్రత్యేక చొరవ, పట్టుదలతో ఈ పంపిణీ ప్రక్రియ విజయవంతంగా సాగింది. ఆమె నేతృత్వంలో అహ్మద్‌గూడ కాలనీ మహిళలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి ఉచిత చీరలను అందుకున్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లను ఆమె స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ.. "ప్రజా ప్రభుత్వం పేద మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక సంక్షేమం కోసమే ఈ పథకాన్ని అమలు చేస్తోంది. మహిళా సాధికారతకు, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఈ కార్యక్రమమే నిదర్శనం" అని స్పష్టం చేశారు.

పండుగ వాతావరణంలో సాగిన ఈ పంపిణీ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొని ఉత్సాహం ప్రదర్శించారు. తమకు సకాలంలో, ఎలాంటి ఇబ్బంది లేకుండా చీరలు అందేలా కృషి చేసిన నాయకురాలు అనురాధ కాలనీ మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు, అహ్మద్‌గూడ కాలనీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం


**చెర్లపల్లి, నీలగిరి వార్త**

మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా చెర్లపల్లి కేంద్ర జైలులో తెలంగాణ జైళ్ల శాఖకు చెందిన నిర్వృతి డీ-అడిక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డీఐజీ డా. డి. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని, వ్యసన విముక్తి, పునరావాసం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాదక ద్రవ్యాల ప్రమాదాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఖైదీలు, సిబ్బంది మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ప్రిజన్ చెర్లపల్లి సూపరింటెండెంట్ జి. ప్రమోద్, ఇతర అధికారులు, వైద్య సిబ్బంది, డీ-అడిక్షన్ సెంటర్ సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.




# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ చెకప్ క్యాంప్..

**మియాపూర్ నీలగిరి వార్త ..**



అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత మెగా మెడికల్ హెల్త్ చెకప్ క్యాంప్ ను మియాపూర్ లోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గురువారం నాగసాయి బాబా దేవాలయం, లక్ష్మీనగర్, మియాపూర్ లో నిర్వహించబడింది. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో ప్రజలకు బ్లడ్ ప్రెషర్, రాండమ్ బ్లడ్ షుగర్, హార్ట్ రేట్, బి ఎం ఐ, బాడీ ఫ్యాట్, మసిల్ మాస్, బోన్ మాస్, మెటబాలిక్ ఏజ్, బాడీ వాటర్, విసెరల్ ఫ్యాట్ తదితర పరీక్షలతో పాటు కంటి మరియు దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి విజయ డయాగ్నస్టిక్ సెంటర్, సెంటర్ ఫర్ సైట్, క్లోవ్ డెంటల్ సంస్థలు సహకారం అందించాయి. క్యాంప్‌కు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పొందారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం , శ్రీరాములు, పార్నంది నాగులు, దయాకర్, శ్రీరామ్ ,కరుణాకర్ లతో పాటు ఏ ర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ సభ్యులు, కాలనీ పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలందరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని నిర్వాహకులు కోరారు.



# బీజేపీ హయాంలో లో అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం ..





**బీజేపీ హయాంలో లో అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం ..**

**- బిజెపితో నే బీసీలకు న్యాయం జరుగుతుంది..**

**ఓబీసీ సామాజిక సమ్మేళనం లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు వెల్లడి..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**


బీజేపీ హాయాశీలో అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర గుడ్ల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, మదీనాగూడ లో నిర్వహించిన ఓబీసీ సామాజిక సమ్మేళనం లో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రశీ లో అనేక అభి వృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది బీజేపీ పార్టీ అని, వీధి వ్యాపారులకు రాయితీ రుణాలిచ్చి, ముద్ర లోన్లు ఇచ్చి ప్రోత్సహిస్తుశీదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీజేపీ అమలు చేస్తుందన్నారు. గతంలో దేశంలో 75 ఎయిర్ పోర్ట్ లు ఉంటే ఇప్పుడు 150 కి పెంచిందని, రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు ఇచ్చింది కూడా అటల్ బిహారీ వాజ్ పేయి ప్రభుత్వనేనని అన్నారు. వరంగల్ లో టెక్స్టైల్ పార్క్, జహీరాబాద్ కు నిమ్జ్ తో పాటు అనేక జిల్లాల్లో ఉపాధి అవకాశాలు పెంచేందుకు కంపెనీలను ఏర్పాటు చేసిందన్నారు. అన్ని దేశాలు 20 శాతం డీజిల్, పెట్రోల్ రెట్లు పెంచాయనీ, అది కూడా తక్కువ గా ఇస్తున్నాయనీ,. మన వద్ద మాత్రం కొరత లేదన్నారు. జి 20 దేశాల్లో చేయలేనివి భారత్ చేస్తుందనీ, క్రూడాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే 3 డోసులు ఉచితంగా ఇచ్చామనీ గుర్తు చేశారు. దేశం లో అన్ని అవార్డులు మనకే, ప్రపంచం లో 56 దేశాలకు ఆర్థికంగా సాయం చేస్తూ త్వరలో నే మొదటి స్థానానికి చేరుకుంటామని తెలిపారు.

27 మంది బిసి మంత్రులు ఉన్నారనీ, ఓబీసీ కమిషన్ కు చట్టబద్దత వచ్చింది. నీట్ ఎగ్జామ్ లో 27 శాతం రిజర్వేషన్ వచ్చింది, అసలైన కులగణన ఇప్పుడు జరుగుతుందన్నారు. 1931 లో బ్రిటిష్ వారు ఆపేస్తే ఇప్పుడు మళ్ళీ మొదలు పెట్టారు. 60 ఏళ్ల కాంగ్రెస్ చేయలేనీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయ రిజిస్ట్రేషన్ లు కల్పించింది బీజేపీ అని, ముస్లింలకు 4 శాతం రిజిస్ట్రేషన్ లు లేకపోతే బీసీలకు న్యాయం జరిగేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్ మెంట్ ఇవ్వట్లేదనీ, దీనివల్ల ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారనీ. హాస్టల్ లో నాణ్యమైన ఫుడ్ అందజేయకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు ఫుడ్ ఫాయిజన్ తో హాస్పిటల్ పాలవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాంగ హోదా కల్పించిన, ఘనత బీజేపీదేనని, ఇప్పుడు స్వర్ణ యుగం నడుస్తుందన్నారు.. బయటి దేశాలకు చదువు కోసం వెళ్ళే వాళ్ళనీ, విదేశీ విద్యఇప్పుడు మన వద్దనే ఉండాలని అన్ని రకాల కాలేజీ లను ఏర్పాటు చేసుకున్నామన్నారు.. స్టాండ్ ఆఫ్ ఇండియా లో భాగంగా అన్ని వసతులు పెంచామని,వీధి వ్యాపారులకు రుణాలిచ్చేందుకు ముందుకు వచ్చారనీ, తెలిపారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు రానున్నాయి. అక్కడ కాషాయ జెండా ఎగరాలి 28 లో కూడా మళ్ళీ బీజేపీదే అధికారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కార్యదర్శి సుమన్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు నాగులు గౌడ్,ములుగు జిల్లా ఇంచార్జీ నరేష్ కొరడాల, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆజిత్ కుమార్ తదితరుల తో పాటు శేరిలింగంపల్లి బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలకు పరిష్కారం చూపాలి బేరి రామచందర్ యాదవ్

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి వినతి పత్రం అందించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త .**



. తెలంగాణలోని బీసీ కులాల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. బీసీల డిమాండ్ల కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టింగ్ అభ్యర్థి మారబోయిన రవి కుమార్ యాదవ్ కి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ సమక్షంలో ఓబీసీ సమస్యల గురించి వినతి పత్రం సమర్పించిన బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ నాయకులు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మియాపూర్ ఓబీసీ మోర్చా సమావేశం మదినగూడ భూమి బ్యాంకెట్ హాల్లో నిర్వహించారు. ఎర్రగుడ్ల ప్రభాకర్ యాదవ్ ఆహ్వానం మేరకు బీసీ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ లు బిసి సంక్షేమ పథకాలు, సమస్యల గురించి బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు కి అందరు కలిసి మెమొరాండం సమర్పించడం జరిగింది. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నందున 54 శాతం ఉన్న బీసీలకు న్యాయం చేయాలని పేద వర్గాలైన 132 బీసీ కులాలకు అన్ని విధాల సహాయ పడాలని విన్నవిస్తూ మెమొరాండం సమర్పించడం జరిగింది. బీసీ కులాల్లో ఎక్కువగా పేదలు ఉన్నందున విద్యా, వైద్యంలాంటి అధిక ఖర్చులు భరించలేని పక్షంలో ఉన్న పేదలకు కేంద్ర ప్రభుత్వం కూడా బాధ్యత తీసుకొని విద్య కోసం ఎక్కువ బడ్జెట్ కేటాయించి కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదలు లక్షలు బిల్లు చెల్లించలేరని అన్ని ఆలోచనతో పేదలను ఆదుకోవాలని కోరడం జరిగింది. పేదలు బ్రతకడానికి ముద్ర లోన్లు సబ్సిడీ లోన్స్ మిగతా అన్ని సంక్షేమ పథకాలను తూచా తప్పకుండా అన్ని బీసీ కుల సంఘాలకు వర్తించే విధంగా వృత్తి ధర్మంగా 132 కులాలకు సహాయం చేయాలని ప్రత్యేకించి విన్నవించడం జరిగింది. బీసీ ముఖ్యమంత్రి బిజెపి డిక్లేర్ చేసిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రజల్లోకి వెళ్లి అత్యధిక జనాభా కలిగిన బీసీలకు జీవన భృతి కలిగే విధంగా సహాయపడాలని ఉద్యోగాలు ప్రభుత్వం మొత్తం కల్పించకపోయినా ఉపాధి మరియు స్వంత వ్యాపారాలు చేసుకోవడానికి బీసీలకు లోన్స్ తో ఆదుకోవాలని ముఖ్యంగా రైతుల్లో 50 శాతం కంటే ఎక్కువ ఉన్న బీసీలు చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బ్యాంకు లోన్ ఇవ్వనందున ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు, రైతులకు సబ్సిడీ ఎరువులు సబ్సిడీ విత్తనాలు అవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతులకు సహాయపడాలని విన్నవించడం జరిగింది. స్వాతంత్రం వచ్చి సుదీర్ఘకాలం తరువాత కూడా ఆర్థిక అంతరాలు పెరిగిపోయినవి. ధనవంతులు కుబేరు లైతే పేదలు నిరుపేదలై కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామీణ వలసలు పట్టణాలకు పెరిగిపోయినవి అందుకని ఆర్థిక సామాజిక న్యాయం పేదలకు ముఖ్యంగా బీసీలకు జరగాలని కోరడం జరిగింది పేదరిక నిర్మూలన వాజ్పేయి ఇందిరాగాంధీ పిలుపుఇచ్చిన పేదరికం పోలేదు. ప్రజాస్వామ్యంలో చేతినిండా పని కడుపునిండా అన్నం ఉండాల్సిందే. గ్రామీణ ప్రాంతాల్లో రోజుగార్ యోజన గ్రామీణ సడక్ యోజన ఎన్ని యోజనాలు ఉన్నా కూడా పేదరికానికి తొలగించే.. విధంగా ప్రభుత్వాలు ఇంతవరకు ప్రయత్నం చేయలేదు సంక్షేమ ఫలాలు 132 కులాలకు సంచారజాతులైన కొన్ని బీసీ కులాలు అసలు వారు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి వాళ్లను కూడా గుర్తించి సహాయపడాలని బీసీ కులాల బిసి సంఘాల ప్రధాన కార్యదర్శులు అధ్యక్షులు, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ విజ్ఞప్తితో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్ మేదరి సంఘం అధ్యక్షులు కొంటు ముకుందం బట్రాజు సంఘం అధ్యక్షులు రాజు విశ్వబ్రాహ్మణ సంఘం శేరిలింగంపల్లి శ్రీశైలం కురుమ,సాయి లు విశ్వకర్మ సంఘం హరికృష్ణ చారి ఐక్యవేదిక ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటగిరి మారుతి అధ్యక్షులు కృష్ణమోహన్ యువత అధ్యక్షులు కొంటూ సుమన్ ఆంజనేయులు గౌడ సంఘం నేత రామకృష్ణ గౌడ్, మున్నూరు కాపు సంఘం బి కృష్ణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, ముత్యం ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, భారీ ఎత్తున బీసీ కుల సంఘాల నాయకులు అధ్యక్ష కార్యదర్శులు అందరూ కలిసి సంక్షేమ ఫలాలతో బీసీలను ఆదుకోవాలని విన్న వించారు.

# శేరిలింగంపల్లి డివిజన్లో ఓటర్ల సవరణ ప్రక్రియ ప్రారంభం

**-బిఎల్ఓలతో కలిసి బీఆర్ఎస్ నేత గుర్ల తిరుమలేష్ ఇంటింటి సర్వే..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురువారం శేరిలింగంపల్లిలో అధికారికంగా మొదలైంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గుల్మార్ పార్క్,నేతాజీ నగర్,డాక్టర్స్ కాలనీ ప్రాంతాల బూత్ లెవల్ అధికారులు బిఎల్ ఓలతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు గుర్లా తిరుమలేష్ గుల్మోహర్ పార్క్ లైబ్రరీలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ యొక్క వివిధ అంశాలపై వివరంగా చర్చించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సరిచూడడం,అర్హులైన వారిని చేర్చడం,మృతులు,వలస వెళ్లినవారు, డూప్లికేట్ పేర్లు తొలగించడం వంటి కార్యక్రమాలను సమీక్షించారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న ఈ సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజల సహకారం కీలకమని తిరుమలేష్ అన్నారు. ఈ సమావేశంలో బూత్ లెవల్ అధికారులు తమ సమస్యలు, సవాళ్లను వివరించగా,వాటిని పరిష్కరించడానికి అన్ని విధాల సహకరిస్తామని తిరుమలేష్ హామీ ఇచ్చారు. ప్రజలు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందా లేదా అని తనిఖీ చేసుకోవాలని, ఏవైనా మార్పులు, సవరణలు ఉంటే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుంది. ఆ తర్వాత డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేసి,క్లెయిమ్స్, ఆబ్జెక్షన్స్ స్వీకరించి,అక్టోబర్ 1న ఫైనల్ జాబితా వెలువరించనున్నారు.

# అంబట్ పల్లిలో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.

నీలగిరి వార్తా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని అంబటిపల్లి గ్రామంలో అక్రమ కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ లక్ష్యంగా గురువారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ( నాకాబంది ) ఆపరేషన్ నిర్వహించారు. కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ఆదేశాల మేరకు మహదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, మహదేవపూర్ ఎస్‌హెచ్ ఓ సాంబమూర్తి, మహదేవ్‌పూర్ ఎస్ఐ జె. రమేష్ , కాళేశ్వరం ఎస్ఐ భగవంత్,పలిమేల ఎస్ ఐ సాయి శశాంక్, మరియు పోలీసు సిబ్బంది గ్రామాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని ఇంటింటి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానిత వ్యక్తులు, నేరచరిత్ర కలిగిన వ్యక్తుల వివరాలను సేకరించి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా 30 లీటర్ల గుడుంబాను సీజ్ చేసారు, మొత్తం 65 వాహనాలను తనిఖీ చేయగా, నంబర్ ప్లేట్లు లేని 6 వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు మరియు ఇతర రికార్డులను పరిశీలించారు. డిక్యుమెంట్ లేని వాటికీ జరిమానా వేయడం జరిగింది, అలాగే గ్రామంలో గుడుంబా వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుడుంబా సేవించడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల పెరుగుదల మరియు సామాజిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులను కోరారు. ప్రజల సహకారంతో గ్రామంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తామని, ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం





# 52వ డివిజన్‌లో మేయర్ పర్యటన.

## - స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు

నీలగిరి వార్తా

రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి 99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా 52వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు.అధికారులతో సమీక్ష నిర్వహించి రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లో డిప్యూటీ మేయర్ ఎల్లయ్య స్థానిక కార్పొరేటర్ నాగరాజు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు





# మణుగూరు మున్సిపల్ హోదాతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం..

**స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆగిపోయి పేద విద్యార్థులు ఇబ్బందులు...**

**డిప్యూటీ తహసీల్దార్ కారం రామారావుకు వినతిపత్రం అందజేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిదినీలగిరి వార్తా ) జూన్: 25

మణుగూరు గ్రామపంచాయతీగా ఉన్న మణుగూరును మున్సిపాలిటీగా మార్చిన తరువాత స్థానిక పేద, నిరుద్యోగ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల మంజూరు నిలిచిపోయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనుగూరు మున్సిపాలిటీ హోదాపై కోర్టులో W.P. No.12568/2005, 14 613/2005 తదితర కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు మణుగూరును మున్సిపాలిటీగానే పరిగణిస్తూ ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారు. దీంతో మున్సిపల్ నిబంధనల ప్రకారం కుటుంబ వార్షిక ఆదాయాన్ని రూ.1.50 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు నమోదు చేస్తున్నారు.అయితే, ఈ-పాస్ (e-Pass) పోర్టల్‌లో మణుగూరు ఇప్పటికీ గ్రామీణ ప్రాంతంగానే నమోదై ఉంది. గ్రామీణ ప్రాంతాలకు వర్తించే నిబంధనల ప్రకారం కుటుంబ ఆదాయం రూ.1 లక్షలోపు ఉంటేనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉంటుంది. రెవెన్యూ శాఖ జారీ చేస్తున్న ఆదాయ ధృవీకరణ పత్రాల్లో ఆదాయం రూ.1 లక్షకు మించి నమోదవుతుండటంతో వేలాది మంది విద్యార్థుల దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి.ఈ సమస్యపై స్పందించిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి డిప్యూటీ తహసీల్దార్ కారం. రామారావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేసి స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్య కలగానే



మిగిలిపో తుందని, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎస్ ఆర్ ఐ నమోదు ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి జూన్ 25:నీలగిరి వార్తా

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీ, 4వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రతి ఇంటికి బూతు స్థాయి అధికారులు వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు సమర్పించిన ఫారాలను ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేసి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్ఏలను భాగస్వామ్యం చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో ప్రతి రోజు చెత్త సేకరణ వాహనాల ద్వారా చాటింపు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజయ్య జీపీఓ కిరణ్, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు

**ఆగస్టు నాటికి టన్నెల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్తా జూన్ : 25

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద కొనసాగుతున్న టన్నెల్ నిర్మాణ పనులను సంయుక్తంగా పరిశీలించారు. టన్నెల్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, భద్రతా ప్రమాణాల అమలు, నిర్మాణ ప్రక్రియ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పనుల స్థలాన్ని సందర్శించిన కలెక్టర్లు టన్నెల్ నిర్మాణ పనుల ప్రస్తుత స్థితిగతులను పరిశీలించి, చేపడుతున్న పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం పూర్తయిన పనులు, మిగిలిన పనులు, నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలు, పనుల వేగం, ఎదురవుతున్న సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పనులను మరింత వేగవంతం చేసి ఆగస్టు లోపల పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు.టన్నెల్ నిర్మాణ సమయంలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పనుల ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు. ఖమ్మం జిల్లా



కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ పనుల అమలులో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. టన్నెల్ నిర్మాణానికి సంబంధించిన భద్రతా చర్యలు, మార్జిన్ సేఫ్టీ అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని, నిర్మాణ నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్లు ఆదేశించారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే విధంగా నాణ్యమైన నిర్మాణాన్ని అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ పరిశీలనలో ఇరిగేషన్ శాఖ టన్నెల్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరిక్షిత్ మెహ్రా, చీఫ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. కృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో రాజ్యాధికార సమరభేరి ఆహ్వాన పత్రికల పంపిణీ.

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 25: నీలగిరి వార్తా

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, పార్టీ జిల్లా నాయకులతో కలిసి పలువురు బీసీ నాయకులు, ఉద్యమకారులకు రాజ్యాధికార సమరభేరి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి రమేష్, భీమనాథుని సత్యనారాయణ, ఖ్యాతం సాంబమూర్తి, లట్ట రాజబాబు, తాటి వెంకన్న, ఖ్యాతం సతీష్ తదితర ప్రముఖ నాయకులకు ఆహ్వాన పత్రికలను అందించారు.చేపట్టిన రాజ్యాధికార పోరాటానికి మద్దతుగా అన్ని కుల సంఘాల నాయకులు, ప్రజలు ముందుకు వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిో హాజరవుతామని హామీ ఇచ్చారని తెలిపారు. తమ సంఘాల నాయకులతో చర్చించి సభకు భారీగా తరలివస్తామని చెప్పినందుకు వారికి రవి పటేల్ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాజ్యాధికార సమరభేరి విజయవంతం కోసం ఈ ఉద్యమాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లాలని, టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద ఎత్తున ప్రజల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించాలని రవి పటేల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్, జింకల శ్రీను, రాజేంద్ర చారి, సలీం తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ ఆర్ ఐ కార్యక్రమంలో అందరు పాల్గొనాలి.సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 25: నీలగిరి వార్తా

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల పిలుపునిచ్చారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారంలో జరిగిన టి.ఎస్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి చచించారు. అలాగే, యువత ప్రత్యేకంగా ముందుకు వచ్చి ఓటర్ నమోదు ప్రక్రియలో పాల్గొనాలని, తమ కుటుంబ సభ్యులు, పరిచయస్తులకు కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగం ఇప్పిస్తానని మోసం

## ఆరు లక్షలు వసూలు

### న్యాయం చేసి డబ్బులిప్పించాలని బాధితుల వేడుకోలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 25):**

అబ్రాడ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఆరు లక్షల వరకు వసూలు చేసి, ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరిస్తున్న సలీం అనే వ్యక్తిపై చర్యలు తీసుకుని డబ్బులు ఇప్పించాలని బాధితుడు సోందుమియా ఆవేదన వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోందుమియా మాట్లాడుతూ ఖమ్మం దానవాయిగూడెంకు చెందిన ఇమామ్ కొడుకు సలీం కువైట్‌లో ఉద్యోగం చేస్తున్నాడని, తమకు తెలిసిన ఏజెన్సీకి డబ్బులు చెల్లిస్తే అబ్రాడ్ వెళ్లవచ్చని నమ్మబలికినట్లు తెలిపారు. తన అల్లుళ్లకు ఉద్యోగం వస్తుందనే ఆశతో సలీం చూపించిన కన్సల్టెన్సీ వారి ఖాతాకు తన సతీమణి పేరుతో ఎస్‌బిఐ బ్యాంక్ నుండి దఫాల వారీగా గబుదాబీ కమర్షియల్ బ్యాంక్ ఖాతా నెంబర్‌ఏ ఇ310030000499477208001కు ఇద్దరికి చొప్పున ఆరు లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఆరు నెలలైనా ఉద్యోగం ఇవ్వకపోవడంతో తమ డబ్బులు ఇవ్వాలని అడుగగా తనకు ఇవ్వలేదు, కన్సల్టెన్సీ వారిని అడగండి అంటూ బెదిరిస్తున్నాడని తెలిపారు. కన్సల్టెన్సీ వారిని అడుగగా తమకేం సంబంధం లేదని, సలీంను అడగాలని చెప్పినట్లు తెలిపారు. ఇటీవలనే సలీమ్ ఖమ్మంవచ్చాడని, తాము నిలదీయగా మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమను మోసం చేసిన సలీమ్‌తో పాటు అతని తండ్రి ఇమామ్‌పై చర్యలు తీసుకుని తమ డబ్బుల్ని తమకు ఇప్పించాలని వేడుకున్నాడు. లేకుంటే తనకు చావే గతి అని, తాను వడ్డీకి అప్పుతెచ్చి డబ్బులు ఇచ్చినట్లు వాపోయాడు. ఈ సమావేశంలో సోందుమియా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# వరంగల్ గ్రంధాలయ చైర్మన్ గా పదవి చేపట్టిన.

## మీసాల ప్రకాష్ కి.

### తెలంగాణ అర్చక సమాఖ్య వరంగల్ అర్బన్ అధ్యక్షులు వరియోగల శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ అర్చక సమాఖ్య వరంగల్ అర్బన్ అధ్యక్షులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో మీసాల ప్రకాష్ స్వగృహమునకు తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి తనగుల రత్నాకర్ శర్మ గోవిందరాజస్వామి కార్య నిర్వహణ అధికారి అద్దంకి నాగేశ్వరరావు శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ అనువంశి అర్చకులు వరయోగుల లక్ష్మణస్వామి, వరయోగుల ప్రసాద్ స్వామి, తాడూరి గోపి స్వామి, తాడూరి రమేష్, స్వామి, హరిదాస్యం సురేష్, లతోపాటు స్థానిక తెలంగాణ అడ్వకేట్ జేఏసీ నాయకులు అడ్వకేట్ వోడాపెల్లి శ్యామ్ కృష్ణ అడ్వకేట్ గుల్లపెల్లి హరికృష్ణ లతోపాటు స్థానికులు బండ శ్రీనివాస్, దౌడు నాగరాజు,గుళ్ళపల్లి రామకృష్ణ లోతోపాటు పెద్ద ఎత్తున స్థానికులు కొండా దంపతుల శుభ ఆశీస్సులతో వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన గౌరవనీయులు మీసాల ప్రకాష్ స్వగృహమునకు వెళ్లి స్వామివారి శేష వస్త్రంతో పూలమాలలతో ఘనంగా సన్మానించి రాబోతున్న రోజుల్లో మీసాల ప్రకాష్ ఇంకా ఎన్నో రాజకీయ అత్యున్నత పదవులు అధిరోహించాలని వారి కుటుంబానికి వారి బంధు వర్గానికి మా గోవిందరాజ స్వామి కొండంత అండగా ఉంటూ ముందు నడిపించాలని కోరుకుంటూ మీసాల ప్రకాష్ ని వేదమంత్రాలతో మహా ఆశీర్వాదము అందించి ఘనంగా సన్మానించారు.



# ఎమ్మెల్సీ విజయశాంతి కి క్యాబినెట్లో అవకాశం ఇవ్వాలి.

## బీసీ మహిళ అని అనగా తొక్కుతున్నారు.

## రాజనాల శ్రీహరి డిమాండ్.

హైదరాబాద్ బంజారాహిల్స్ సినీనటి తెలంగాణ స్టార్ క్యాంపినర్ ఎమ్మెల్సీ విజయశాంతి జన్మదిన సందర్భంగా తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాల గురించి చర్చించారు అనంతరం రాజనాల శ్రీహరి మాట్లాడుతూ విజయశాంతి తెలంగాణలో కొంతమంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆమెను తొక్కేస్తున్నారు ఆమెను క్యాబినెట్లో తీసుకొని హోమ్ మినిస్టర్ ఇవ్వాలి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కనుక తప్పకుండా ఈసారి క్యాబినెట్లో అవకాశం ఇవ్వాలని గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.




# సీతారామ' పూర్తిచేస్తారా? లేదా?

## సీఎం స్పష్టత ఇవ్వాలని డిమాండ్

## 2024, 2025 రబీ రైతుభరోసా సంగతేంటి?

## 8 నెలలైనా 'సామినేని' హత్యకేసు తేల్చలే..!

## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

## సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 25:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధ్వజమెత్తారు. నిధులను వరదలా పారించి ప్రాజెక్టును 2026 పంద్రాగస్టు లోగా అందుబాటులోకి తీసుకొస్తామని 2024 వైరా సభ, సీతారామ పంప్ హౌస్ ల ప్రారంభం సందర్భంగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని తుంగలో తొక్కారన్నారు. ఈనెల 30న చింతకాని మండలంలో నిర్వహించే రైతు, ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్న సీఎం సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తారో లేదో? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే దుమ్ముగూడెం (సీతారామ) ప్రాజెక్టు సిద్ధించిందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంతో పాటు తానూ ఈ ప్రాజెక్టు సాధనకు పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు.

### నెలన్నర రోజుల్లో సీతారామ' పూర్తి చేయగలరా?

కాంగ్రెస్ ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ప్రభుత్వం జిల్లాను నిరాదరణకు గురిచేస్తోందని పోతినేని అన్నారు. 2026 పంద్రాగస్టు లోగా సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తామని స్వయంగా సీఎం పెట్టిన గడువు నెలన్నర రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. రూ.18వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం రూ.8వేల కోట్లు ఇప్పటికే ఖర్చుపెట్టామని, ఇంకా రూ.10వేల కోట్లతో ప్రాజెక్టు రెండేండ్లలో పూర్తవుతుందని 2024లో సీఎం చెప్పిన మాటను వీడియో రూపంలో ప్రదర్శించారు. సీఎం పెట్టిన 2026 పంద్రాగస్టు గడువుకు ఇంకా నెలన్నర రోజులు మాత్రమే ఉంది... చేయగలరా? అని ప్రశ్నించారు. రూ.18వేల కోట్ల అంచనాలు రూ.19వేల కోట్లకు చేరాయన్నారు. సీఎం హామీ ఇచ్చిన తర్వాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారని, రెండింటిలో కలిపి రూ.600 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముగ్గురు మంత్రులు తలా ఒక కాల్వ చొప్పున తవ్వుకుంటున్నారని తెలిపారు. శ్రీనివాసరెడ్డి మున్నేరు టూ పాలేరు లింక్ కెనాల్, తుమ్మల రాజీవ్, భట్టి జవహర్ కెనాల్స్ తవ్వుకుంటున్నారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికాకుండా కాల్వలు తవ్వుకుంటే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 2016 ఫిబ్రవరిలో కేసీఆర్ రోళ్లపాడు వద్ద ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 2003లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం 2,600 కి.మీ పాదయాత్ర చేశారని తెలిపారు. 2012లో తాను జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకూ వెయ్యి మంది రైతులతో తాను పాదయాత్ర చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కృష్ణా గోదావరి అనుసంధానం కోసం ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు విషయంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో మంత్రులు కెనాల్స్ తీస్తూ పోతే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 124 కి.మీ పొడవున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్స్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 104 కి.మీ పూర్తయ్యాయని చెప్పారు. 104 కి. మీ వద్ద జూలూరుపాడు, దమ్మాయిగూడెం టన్నెల్స్ పూర్తి చేస్తే గోదావరి నీళ్లు పాలేరు రిజర్వాయర్ లో కలుస్తాయన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తారా? లేదా? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ఓ ప్రాజెక్టు పూర్తి చేశారా? ఓ పరిశ్రమ, ఓ యూనివర్శిటీ స్థాపించారా? అని నిలదీశారు. ఏమి చేశారని రైతులు, ప్రజలు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా వేసిన పంటల్లో 30శాతం విత్తనాలు మొలకెత్తలేదన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నీళ్లు రాకపోతే ఏంటి పరిస్థితి? అని సీఎంను ప్రశ్నించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.22వేల కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయిస్తే దీనిలో కేవలం రూ.360 కోట్లు సీతారామకు కేటాయించటం సిగ్గు చేటన్నారు. 2026 ఖరీఫ్ రైతుభరోసా నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పోతినేని తెలిపారు. కానీ 2024, 2025 రబీ రైతుభరోసా నిధులు ఇస్తారో... లేదో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వేయడానికి ఇచ్చే రైతుభరోసా నిధులను సంవత్సరాల కొద్దీ పెండింగ్ పెట్టడాన్ని తప్పుబట్టారు.




### రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని పోతినేని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య జరిగి 8 నెలలవుతున్నా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ హత్యకు పాల్పడిన వారిలో కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని రామారావు భార్య చెబుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఈ హత్య విషయమై తేల్చాలని మండల కేంద్రం మొదలు శాసనసభ దాకా దీనిని తీసుకెళ్లామన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని ఈ విషయమై కలిసిన సందర్భాలను వివరించారు. రామారావు హత్య జరిగిన చింతకాని మండలంలోని సభకే సీఎం హాజరవుతున్న నేపథ్యంలో ఈ సభా వేదికపై నుంచే దీనికి సమాధానం చెప్పాలని కోరారు. హత్య, దొంతనం, రేప్ ఏది జరిగినా హటరీంశాఖ మంత్రిగానూ ఉన్న సీఎం పట్టించుకోరా? అని ప్రశ్నించారు.

### విద్యారంగానికి చేసిందేంటి?

ఖమ్మం జిల్లా విద్యారంగానికి ప్రభుత్వం చేసిందేంటని సుదర్శన్ నిలదీశారు. ఓ యూనివర్శిటీ నిర్మించారా? అని అడిగారు. ఖమ్మం జిల్లాలో 21 ఎంఈవో పోస్టులుంటే 19, డైట్ కళాశాలలో 13కు 13 పోస్టులు రెగ్యులర్ ఉద్యోగులు లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆలోచన మంచిదే అయినా ఆచరణ ఏదన్నారు. బ్రేక్ ఫాస్ట్ అమలవుతుందా? అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా ఆచరణయోగ్యమైన దిశగా చర్యలు ఉండాలన్నారు. జిల్లా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని ముఖ్యమంత్రి, మంత్రులను హెచ్చరించారు. జవాబుదారీ ఉండేలా సీఎం ప్రకటనలు ఉండాలని కోరారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం.

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప వరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడంలో సీఎం రిలీఫ్ ఫండ్ కీలక పాత్ర పోషిస్తోందని ఎంపీ పేర్కొన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.3,50,000 (మూడు లక్షల యాభై వేల) విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంపీ కడియం కావ్య స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడి, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భరించడం చాలా కష్టసాధ్యమవుతుందని అన్నారు. అలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందని చెప్పారు. ముఖ్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందాల్సి వచ్చినప్పుడు లక్షల్లో ఖర్చు అవుతుండటంతో కుటుంబాలు అప్పుల పాలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అలాంటి వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని ఎంపీ తెలిపారు. అవసరమైన సహాయం కోసం ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. కష్టకాలంలో తమకు ఆర్థిక చేయూత అందేలా చొరవ చూపిన ఎంపీ కడియం కావ్యకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన.

**బిజెపి జిల్లా నాయకులు కర్నే రవీందర్.**

గురువారం కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ వివాహం హైదరాబాదులో జన్వాడ కే కన్వెన్షన్ హాల్లో బిజెపి జిల్లా నాయకులు రవీందర్ మాజీ కేంద్ర మంత్రులు మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ సమస్యలు వివరించారు.



# వరంగల్ ఎమ్మార్వో కార్యాలయంలో ప్రారంభించిన.

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూం నీలగిరి వార్త**

వరంగల్ మండల రెవెన్యూ కార్యాలయం )లో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్-2026 కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రారంభించారు.



# దేశాయిపేట స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ప్రారంభించిన.

**వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్**

వరంగల్. దేశాయిపేటలో స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ను ప్రారంభించిన వరంగల్ తాసిల్దార్ శ్రీకాంత్.



# శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా.

## ప్రత్యేక పూజలు, అభిషేకాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గురువారం రోజున వరంగల్ కాశిబుగ్గ లోనిఅతి ప్రాచీనమైన కాకతీయులు నిర్మించినటువంటిప్రముఖ దేవాలయంశ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 5-30 ని.లకు. గురువారం శ్రీ రంగ నాయకస్వామివారికి పంచామృతములతో వేదమంత్రాలతో అభిషేకాలు ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో దేవాలయ చైర్మన్ గోసికొండ శకుంతల సుధాకర్ ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పిట్టల కోటేశ్వర్, పల్లకొండ రాజమణి రమేష్, మేడుకుర్తి లోకేష్ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ కో-కన్వీనర్ ఆకేన వెంకటేశ్వర్లు, తలకోటి రమేష్, ఓని రజిత, వడిచెర్ల పద్మ, మాదగాని సరోజన, అనుమాండ్ల లలిత, పల్లకొండ సమ్మక్క, విజయ, సకినాల మహేష్ దంపతులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి మాసంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పంచామృతాభిషేకాలు అలాగే పౌర్ణమి రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతము అలాగే అమావాస్య రోజు చండీ హోమం ప్రతి మంగళవారము శనివారము దక్షిణముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృతం లతో అభిషేకాలు నిర్వహించడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు.



# పారిశుధ్య కార్మికుడి అంత్యక్రియలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆర్థిక సహాయం

**చొప్పదండి ని.వ గంగాధర మండలం జూన్ 25నీలగిరి వార్తా**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామ పారిశుధ్య కార్మికుడు లంకదాసరి మల్లయ్య గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందగా పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ సివిల్ హాస్పిటల్ కు తరలించారు. కాగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధిత కుటుంబాన్ని కరీంనగర్ సివిల్ హాస్పిటల్ వద్ద పరామర్శించారు. పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో మరింత అండగా ఉంటామంటూ బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.




# పల్స్ పోలియోను విజయవంతం చేయండి.

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 25: నీలగిరి వార్తా**

జయశంకర్ భూపాలపల్లిజిల్లాలో ఈనెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పిలుపునిచ్చారు పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి అని కోరారుజయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు జిల్లాలో మొత్తం 34728 మంది వీరికి 296 బూతులు ఏర్పాటు చేసి 14 మొబైల్ టీంలు ,14 ట్రాన్సిస్ట్ టీమ్స్, ఏర్పాటు చేసి 11 84 మంది ఏఎన్ఎమ్స్ ఆశాలు డాక్టర్లు విధులు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించమని,25 హైరిస్ ఏరియాను గుర్తించి అందులో 137 చిల్డ్రన్ లను గుర్తించడం జరిగినదని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమమును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఒక్క పిల్లవాడు కూడా తప్పిపోకుండా 100% అందరూ పోలియో చుక్కలు వేయించుకోవాలని డి ఎం హెచ్ ఓ తెలియజేశారు.

# ఆపరేషన్ కవచ్‌లో కామారెడ్డి పోలీసుల పంజా










## ‘ఆపరేషన్ కవచ్’ లో జంతువుల అక్రమ వేటగాళ్ల ముఠా గుట్టురట్టు, నిందితుల అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు చట్టవ్యతిరేక అక్రమ కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ఆపరేషన్ కవచ్” కార్యక్రమం మరోసారి అద్భుత పలితాన్ని ఇచ్చింది. అడవి జంతువుల అక్రమ వేటకు పాల్పడుతున్న 8 మంది సభ్యులు గల ముఠాను గాంధారి పోలీసులు పట్టుకోవడం, నేరస్తుల వద్ద నుంచి భారీగా నాటుతుపాకులు, పేలుడు పదార్థాలు మరియు వేట సామగ్రిని స్వాధీనం చేసుకుని జిల్లాలో అక్రమ కార్యకలాపాలకు తావులేదని తెలియజేయడం జరుగుతుంది. వివరాల్లోకి వెళితే.. తేదీ 24.06.2026 న రాత్రి సమయంలో గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొండి సడక్ చౌరస్తా వద్ద గాంధారి ఎస్ఐ మహేందర్ మరియు పోలీసు సిబ్బంది “ఆపరేషన్ కవచ్” లో భాగంగా ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. రెండు మోటార్ సైకిళ్లపై ఐదుగురు వ్యక్తులు వచ్చి పోలీసుల వాహన తనిఖీలు ముమ్మరంగా చేయడం గమనించి కొంత దూరం నుండే వెనుదిరిగి పారిపోవడానికి ప్రయత్నించారు. గాంధారి ఎస్ఐ మరియు సిబ్బంది వెంటనే స్పందించి, అత్యంత చాకచక్యంగా వారిని వెంబడించి పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద అక్రమ నాటుతుపాకులు, గన్‌పౌడర్, పొటాష్, స్టీల్ పెలెట్స్ (చెర్రలు), ఫెల్ట్స్ తదితర ప్రమాదకర వేట సామగ్రి లభ్యమవడంతో ఆదేవిదముగా పట్టుబడినవారు పొంతన లేని సమాధానాలు చెప్పడముతో పోలీసులు ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని లోతైన దర్యాప్తు ప్రారంభించారు. జిల్లాలో అక్రమంగా తుపాకులు, పేలుడు పదార్థాలతో ముఠా సంచరిస్తున్న సమాచారాన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ సూచనల మేరకు పట్టుబడిన వారియొక్క పూర్తి నెట్వర్క్ ఛేదించడానికి మరియు ఆయుధాలను రికవరీ చేయడానికి పక్కా ప్లాన్‌తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ దిశానిర్దేశంలో, ఎల్లారెడ్డి డీఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో.. సదాశివనగర్ సీఐ, గాంధారి, తాడ్వాయి ఎస్ఐ మరియు సిబ్బందితో కూడిన మూడు ప్రత్యేక బృందాలు రంగంలోకిదిగి అత్యంత సమన్వయంతో విచారణను వేగవంతం చేశాయి. పోలీసుల విచారణలో పట్టుబడిన నిందితులు అడవి జంతువుల వేట కోసం అక్రమంగా నాటుతుపాకులను కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్లు తెలిసింది. జంతువుల అక్రమ వేటకు అటవీ ప్రాంతానికి వెళ్లినప్పటికీ వర్షం పడడంతో అనుకూలించక వెనుతిరుగు సమయములో పోలీసుల తనిఖీల్లో చిక్కినట్లు వెల్లడించారు. తనిఖీలలో విస్లావత్ గోపీచంద్ నడుపుతున్న బజాజ్ మోటార్ సైకిల్‌పై ఒక వ్యక్తి నాటుతుపాకీతో ఉండగా, ఆంగోతి లక్ష్మణ్ నడుపుతున్న హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్‌పై విస్లావత్ నాను వేట సామగ్రి ఉన్న సంచితో, అలాగే విస్లావత్ గణేష్ మరో నాటుతుపాకీతో ఉన్నట్లు పోలీసులు గుర్తించి స్పాట్ లోనే వారి నుండి 2 నాటుతుపాకులు, సామగ్రి, 2 బైకులను స్వాధీనం చేసుకున్నారు.

నెట్వర్క్ గురించి ఆరా తీయగ సుమారు మూడు నెలల క్రితం ఆంగోత్ ధర్మ నాయక్ మరియు సలావత్ చందర్ ల మధ్యవర్తిత్వంలో, బాన్సువాడ మండలంలోని చిన్నరాంపూర్ గ్రామానికి చెందిన అస్లాం చావుస్ వద్ద నుంచి ఒక్కో నాటుతుపాకిని రూ.10,000/- చొప్పున కొనుగోలు చేసినట్లు నిందితులు విచారణలో వెల్లడినది. అంతేకాకుండా, తాము కొనుగోలు చేసిన మొత్తం ఐదు నాటుతుపాకులలో మూడింటికి ట్రిగ్గర్ మెకానిజంలు లేకపోవడంతో వాటిని గండివేట్ తండా సమీపంలోని వ్యవసాయ పొలంలో దాచిపెట్టినట్లు తెలిపారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ప్రత్యేక బృందాలు వెంటనే గండివేట్ తండా పరిసర ప్రాంతాల్లో గాలింపు సోదాలు నిర్వహించి, అక్కడ దాచిపెట్టిన మరో 3 నాటుతుపాకులను రికవరీ చేయడం జరిగినది. ఈ కేసు దర్యాప్తును ఇలాగే కొనసాగిస్తూ.. ప్రత్యేక బృందాలు చిన్నరాంపూర్ గ్రామ సమీపంలోని ఒక కోళ్ల ఫారం (పౌల్ట్రీ ఫామ్) వద్ద షెల్టర్ తీసుకున్న మిగతా నిందితులైన సలావత్ చందర్ (ఏ-6), ఆంగోత్ ధర్మ నాయక్ ఏ ధర్మ (ఏ-7), మరియు ప్రధానంగా నాటు తుపాకులు సరఫరా చేసిన అస్లాం చావుస్ (ఏ-8) లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి వేటకు ఉపయోగించే మరో 3 చాప్స్ (ధ్రుతీతీవశ్రీం), 1-ఎయిర్ గన్, 3-ట్రిగ్గర్ మెకానిజంలు మరియు స్టీల్ పెలెట్స్ (చెర్రలు) లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా అక్రమ వేట ముఠా యొక్క పూర్తి నెట్వర్క్ కామారెడ్డి పోలీసులు అరెస్ట్ చేసి కోర్ట్ ముందు హాజరుపరచడం జరుగుతుంది. అరెస్టు చేయబడిన నిందితుల వివరాలు:

(ఏ-1) -- విస్లావత్ అరుణ్ , విస్లావత్ గోపిచంద్ (ఏ-2) -- ఆంగోత్ లక్ష్మణ్ (ఏ-3) విస్లావత్ నాను (ఏ-4) -- విస్లావత్ గణేష్ (ఏ-5) -- ఏ1 నుండి ఏ5 గండివేట్ తండా, గాంధారి మండలం, (ఏ-6) సలావత్ చందర్, హాజీపూర్ గ్రామం, నస్రుల్లాబాద్. (ఏ-7) ఆంగోత్ ధర్మ నాయక్ ఏ ధర్మ, నాగధార్ రాంచందర్ తండా, నిజాంపేట్ మండలం, సంగారెడ్డి జిల్లా.(ఏ-8) అస్లాం చావుస్, చిన్నరాంపూర్ గ్రామం, బాన్సువాడ మండలం. స్వాధీనం చేసుకున్న సామగ్రి: నాటుతుపాకులు-5, ఎయిర్ గన్-1, ట్రిగ్గర్ మెకానిజంలు-3, చాప్స్ (ధ్రుతీతీవశ్రీం)- 3, మందుగుండు ఒ వేట సామగ్రి- స్టీల్ పెలెట్స్ (చెర్రలు), గన్‌పౌడర్, పొటాష్, ఫెల్ట్స్ మరియు ఇతర సామాగ్రి, వాహనాలు- 2 (బజాజ్ మరియు హెచ్ఎఫ్ డీలక్స్). అక్రమ ఆయుధాల సరఫరా, వన్యప్రాణుల వేట ముఠా నెట్వర్క్ ను సమర్థవంతంగా ఛేదించి, భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్న సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, గాంధారి ఎస్ఐ మహేందర్, తాడ్వాయి ఎస్ఐ నరేష్, మరియు పోలీస్ సిబ్బంది సంతోష్, పెంటయ్య, హోంగార్డ్ వీరప్రసాద్‌లను కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి వారికి నగదు బహుమతులు (రివార్డులు) అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో అక్రమ ఆయుధాల సంస్కృతికి, వన్యప్రాణుల వేటకు తావులేదని హెచ్చరించారు. నేరస్థులకు సింహస్వప్నంగా, ప్రజలకు రక్షణకు భరోసాగా “ఆపరేషన్ కవచ్” ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని, చట్టవ్యతిరేక చర్యలపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ స్పష్టం చేయడం జరిగింది.

# మత్తు పదార్థాల బారినపడిన బాధితులను పరామర్శించిన డీసీపీ...

## డీ-అడిక్షన్ సెంటర్‌లో ఆటవస్తువుల పంపిణి

**నీలగిరి వార్తా ,గోదావరిఖని:**

గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన బాధితులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడం,వారి మానసిక స్థితి, ప్రవర్తనలో సానుకూల మార్పులు తీసుకురావడం లక్ష్యంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావ రిఖని ఏసీపీ ఎం.రమేష్,వన్‌టౌన్ ఇన్ స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డీ-అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి,వారికి అందు తున్న వైద్య సేవలు,చికిత్స పురోగతి గురించి వైద్యులు,సంబంధిత అధికారు లను అడిగి తెలుసుకున్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వ్యక్తులు తిరిగి సమాజంలో గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపేలా అవసర మైన వైద్య, మానసిక,సామాజిక సహా యాన్ని అందించేందుకు పోలీసులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చికిత్స పొందుతున్న బాధితుల కాలక్షేపం, మానసిక ఉల్లాసం,



ఆలోచనా విధానంలో సానుకూల మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అందించిన క్యారమ్ బోర్డులు,చెస్ బోర్డులు తదితర ఆటవస్తువులను డీసీపీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గంజాయి,ఇతర మత్తు పదార్థాల వ్యసనం నుంచి పూర్తిగా బయటపడేందుకు వైద్య చికిత్సతో పాటు మానసిక ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారం,సమాజం నుంచి నిరంతర మద్దతు కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. వ్యసనానికి గురైన వారిని చిన్నచూపు చూడకుండా,వారిలో ఆత్మవి శ్వాసం పెంపొందించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

## యూరియా యాప్ కు సంబంధం లేకుండా పాస్ పుస్తకాలు ఉన్న ప్రతి రైతుకు యూరియా ఇవ్వాలి- సిపిఐ డిమాండ్.

**కోటగిరి, జూన్ 25, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని యశశ్రీ స్కూల్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్.రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యూరియా యాప్ ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.గతంలో ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములకు యూరియా అవసరమై రైతులు యూరియా కోసం బుక్ చేస్తే వారికి యాప్ లో భూమి చూపించడం లేదని,ఇంకా కొంత మంది రైతులకు నెట్ వర్క్ పనిచేయకపోవడంతో యూరియా బుక్ అవడం లేదని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఈ తరుణంలో యూరియా లేకపోతే ఇతర మందులను కలిపి పొలంలో చల్లడం ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా యాప్ ను తొలగించి పట్టా ఉన్నటువంటి ప్రతి రైతుకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలను నిలిపివేసే కుట్రలో భాగంగానే నేటి నుండి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఎస్ఐఆర్ లో ప్రతి ఓటరు తమ కుటుంబ వివరాలతో బిఎల్ఓ లకు సహకరించి ఓటరు నమోదు ప్రక్రియను విజయవంతం చేసుకోవాలని లేనిచో సంక్షేమ పథకాలు నిలిపివేసే అవకాశముందని ప్రజలకు, ఓటర్లకు తెలిపారు.సిపిఐ మండల కార్యదర్శి ఏ.విటల్ గౌడ్, సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్, నాయకులు, పి.సాయిలు, హనుమాన్లు, శివ,లతీఫ్ పాల్గొన్నారు.



## హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్... అని రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరం ఇచ్చిన పిలుపు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఉప సర్పంచ్ లు తమ చెక్ పవర్ తొలగింపు నిజం కాదని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటన చేయాలని.కోరుతు హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్... అని రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ కు తరలివెల్లారు హైదరాబాద్ లో ఇందిరా పార్క్ ధర్నా చౌక్ కు తరలివెల్లిన చందుర్తి మండలం ఉప సర్పంచ్ లు.ప్రభుత్వం ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ తొలగిస్తుంది అని సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో ఆందోళన చెందిన ఉప సర్పంచ్ లు తమ చెక్ పవర్ తొలగింపు నిజం కాదని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రకటన చేయాలని.కోరుతు హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్... అని రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్ కు తరలివెళ్లారు.చెక్ పవర్ తమ హక్కని తొలగించే ప్రయత్నం చేస్తే ఎంతదురం అయినా వెళ్తాము అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండలం ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జోగాపూర్ ఉప సర్పంచ్ గంట మల్లేశం, ఉపాధ్యక్షులు నర్సింగాపూర్ ఉప సర్పంచ్ పూదూరి జీవన్ రెడ్డి, తిమ్మాపూర్ ఉప సర్పంచ్ ఎడ్ల హరీష్, మర్రిగడ్డ ఉప సర్పంచ్ ఏరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అనంతపల్లి ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్,బండపల్లి ఉప సర్పంచ్ పల్లపు ఇసాక్, సనుగుల ఉప సర్పంచ్ స్వామి, ఆశిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ మూల మహేందర్ రెడ్డి హైదరాబాద్ తరలివెళ్లారు.





# కోటగిరి పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్.










**పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా ప్రతీ సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలి**

**ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి.**

**కోటగిరి, జూన్ 25, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి పోలీస్ స్టేషన్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గురువారం నాడు మధ్యాహ్నం సమయంలో గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పీ.ఎస్., కోటగిరి పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామమూ నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది.కోటగిరి పి.ఎస్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని , సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.ఈ పోలీస్ స్టేషన్ సరిహద్దులో మహారాష్ట్ర ఉన్నందున వాహనాల రాకపోకలపై ఎల్లప్పుడూ నిర్విరామముగా నిఘ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు మరియు సిబ్బంది 24౩7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని , దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని , సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి పి. శ్రీనివాస్ , రుద్రూర్ సీఐ శ్రీ కృష్ణ , కోటగిరి ఎస్సై జి. శ్రీనివాస్ యాదవ్, మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కామారెడ్డిలో ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:** జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ , జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వి. గిరి తో కలిసి పట్టణంలోని కీసాన్ అగ్రి మార్ట్ ఎరువుల దుకాణాన్ని, గోదాం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలో ఉన్న యూరియా, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, మిగిలిన స్టాక్ వివరాలను వెంటనే సంబంధిత యాప్లో నమోదు చేయాలని డీలర్కు ఆదేశించారు. ఎరువుల విక్రయాలు పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అనంతరం అక్కడ ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి యూరియా లభ్యత, బుకింగ్ యాప్ వినియోగంపై ఆరా తీశారు. యాప్ ద్వారా ఎరువుల బుకింగ్ చేసుకోవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని, రైతులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపడుతోందని తెలిపారు. ఎరువుల నిల్వలు,సరఫరా, విక్రయాల పై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# యువర్ ఆనర్ మల్లుల్ల అభిషేక్ అనే నేను కంచె చేను మేస్తే

**నీలగిరి వార్తా ఘట్కేసర్ జూన్ 25 గురువారం**

ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాద్రె రాజేష్ ఆధ్వర్యంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2001 లో నారపల్లి మెయిన్ రోడ్ లో నాలుగు షెటర్లు కుటుంబ సభ్యుల పరస్పర అంగీకారంతో ఎన్ విజయ, . వరలక్ష్మి . సుందరా చారి, గత 24 సంవత్సరాల నుండి దుకా ణాలను అద్దెకిచ్చి జీవనో పాది పొందుతున్నారు షాప్ కు సంబంధించిన కరెంటు బిల్లులు ఆస్తిపన్ను క్రమం తప్పకుండా పోచారం మున్సిపాలిటీలో చెల్లిస్తున్నారు అయితే మల్లుల్ల అభిషేక్ అనే వ్యక్తి లాయర్ అప్పయ్య మరణించిన తరువాత అతని రెండవ కుమారుడు అయిన . గాంధీ బాబు నుండి నావి ఎమ్ విజయ,. మహాలక్ష్మి సుందరాచారి పేర్ల పైన రిజిష్టర్ అయిన ప్లాట్లకు ఏజీపిఏ డాక్యూమెంట్ నంబరు 2857/2019 18 2858/ 2019 పొందారు . సర్వే నెంబర్ 11 – 14 8 16 20 లోని ప్లాట్ నెం మోసపూరితంగా కిరాయికి ఉంటానని చెప్పి సదర్ వ్యక్తితో అగ్రిమెంట్ వ్రాయించుకొని ప్రస్తుతం ఇది మీ పేరు మీద లేదు ఇది నాది అని బార్ కౌన్సిల్ అనెనమోదు పేరుతో కెటాయించాలని తెలంగేయడం జరిగింది తెలంగాణ హైకోర్టు సూచన మేరకు, పోచారం మున్సిపాలిటీ కమీషనర్ కు ఆదేశాలు జారీ చేయడంతో ప్లాట్లను అధికారులు సందర్శించి, సంబందిత స్థలం ఖాళీగా లేదు అని, 4 దుఖాణాలు ఉన్నాయి, వాటిలో వరించు కొన్న పిదప మల్లుల అభిషేక్ యొక్క మున్సిపల్ ప్రాపర్టీ రికార్డ్ సవరణ మరియు హౌస్ నెంబర్ కెటాయింపు అప్లికేషన్ తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంజరిగింది మల్లుల అభిషేక్ కు అప్లికేషన్ పెట్టడం జరిగింది. ఆ అప్లికేషన్ లో ఎంక్వయిరీ లో, సైట్ అప్లికేషన్ సరిగా లేనందున, రిజెక్ట్ చేయడం జరిగింది అయితే ఈ విషయంపై బాధితులు స్థానిక కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించారు ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి నాయకులు పల్లె బాబురావు మెట్టు గణేష్ ఎర్ర రాజు ఔషపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సల్మాన్ కీసరగుట్ట దేవస్థానం



చైర్మన్ డైరెక్టర్ సామల అమర్ సహకార బ్యాంకు డైరెక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి పోచారం గ్రామ శాఖ అధ్యక్షులు నరేష్ గౌడ్ నారపల్లి మాజీ సర్పంచ్ రాజే ష్ బాధితులు తదితరులు పాల్గొన్నారు..

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి










జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పి రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కామారెడ్డి జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

జిల్లా పరిపాలన, పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ర్యాలీలో అధికారులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొని మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు మూలస్తంభమని, మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ అభివృద్ధిని కూడా దెబ్బతీస్తుందని తెలిపారు. విద్యార్థులు, యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు నిరంతర నిఘా కొనసాగుతోందని చెప్పారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసు శాఖకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజ సహకారంతోనే మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని, వాటి నిర్మూలనకు కృషి చేయాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, జిల్లా సంక్షేమ అధికారి కుమారి ఐ. ప్రసన్న, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు, పోలీసు అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసం కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా 25 వార్డు కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ ప్రజలకు షుగర్ టెస్ట్ బీపీ టెస్ట్ జరిగింది రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది మరియు 25 వ వార్డు ప్రజలకు షుగర్ టెస్ట్ బీపీ టెస్ట్ చేయడం జరిగింది సీడీపీఓ సౌందర్య మాట్లాడుతూ 3నుండి 5 సంవత్సరల పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తెలిపారు అంగన్వాడి టీచర్ జ్యోతి మాట్లాడుతూ ఆట పాటల తో అంగన్వాడి విద్య అందిస్తున్నామని పిల్లల కు పోషణ పదార్థాలు ఇవ్వబడును గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు పౌష్టిక ఆహారం ఇస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో 25 వ వార్డు కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ఉపయోగించుకోవాలని మరియు ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న షుగర్ టెస్టులు బిపి టెస్టులు చేసుకోవాలని తెలిపారు సూపర్వైజర్ అంజమ్మ అంగన్వాడీ టీచర్ కే జ్యోతి తల్లులు పిల్లలు ఆశా వర్కర్లు వైష్ణవి వాణి ఆయా తల్లులు పిల్లలు తల్లిదండ్రులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.







# హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ సదస్సు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు**

**మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలి: డీఎస్పీ**

**పాఠశాల ఆవరణలో భారీ మానవహారం..**

**డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ**

**ఆకట్టుకున్న పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన**

**డ్రగ్స్ సమాచారముంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు తెలపండి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్ (మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక ఆదేశాల మేరకు, మత్తు పదార్థాల వల్ల సమాజానికి జరుగుతున్న నష్టాలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థి లోకంలో విస్తృత చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ విశేష కార్యక్రమానికి వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఏకతాటిపై నిలిచి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకై గట్టిగా యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను కళ్లకు కడుతూ వినూత్న రీతిలో ప్రదర్శించిన సామాజిక నాటికలు అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆలోచింపజేశాయి. అదేవిధంగా డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను ఎలా చిదిమేస్తుందో వివరిస్తూ విద్యార్థులు వేసిన పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ అవగాహన సదస్సులో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. విద్యార్థులు, యువత దేశానికి అత్యంత కీలకమైన సంపద అని, దేశ ప్రగతి వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అలాంటి బంగారు భవిష్యత్తు ఉన్న యువత, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్ల వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసిక సమతుల్యత దెబ్బతింటుందని, దీనివల్ల చదువుపై శ్రద్ధ తగ్గి, కెరీర్ నాశనమై చివరికి కన్నతల్లిదండ్రులను, కుటుంబాలను రోడ్డున పడేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చదువుకునే వయసులో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాల సాధన కోసమే నిరంతరం శ్రమించాలని అన్నారు. సమాజంలో ఎదురయ్యే చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లకు లోనై చాలామంది యువకులు ఇటువైపు మళ్లుతున్నారని, కాబట్టి ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా గట్టి మానసిక ధైర్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం ఎలాంటి కఠినమైన జైలు శిక్షలు ఉంటాయో, చట్టపరమైన కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎలా కోల్పోతారో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం విద్యార్థులే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా నిరంతరం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712671111 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరాజం మాట్లడుతూ యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడానికి గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత బాగుండాలనే తపనతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, వీటికి ప్రజల నుండి పూర్తి సహకారం అందాలని కోరారు. ఈ విస్తృత అవగాహన సదస్సులో హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ శంకరయ్య, వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని పాల్గొన్నారు.










# మహిళా సాధికారత కార్యక్రమంలో పాల్గొన్ స సర్పంచ్ సరిత.

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 25:, నీలగిరి వార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా దేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ సరిత హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన ఉమెన్ ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్ -- వేట్ ఇండియా ఆధ్వర్యంలోని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు సంబంధించిన కార్యక్రమంలో ఆమె చురుకుగా పాల్గొనగా, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ, మహిళల సాధికారత, గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు. సర్పంచ్ సరిత ను మాజీ ఎంపీపీ బి.రాణిబాయి రామారావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బందెలు సత్యమ్మ, పీసీసీ ఉపాధ్యక్షులు అంగోత్ సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి స్వప్న రెడ్డి తదితరులు అభినందించారు.

# జడ్పీ పాఠశాలను తనఖీ చేసిన సర్పంచ్.

జయశంకర్ భూపాలపల్లి.జూన్ 25: నీలగిరి వార్త



సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా దేవపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం సర్పంచ్ హసీనా బాను తనిఖీ చేశారు. సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా బాను, సంబంధిత అధికారులు మరియు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంద ర్శించి పాఠశాలలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, సైన్స్ ల్యాబ్, తాగునీటి సౌకర్యం, చేతులు కడుక్కునే వస తులు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన సదుపాయాలు, సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై చర్చించారు. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తే గ్రామ భవిష్యత్తు అనే సంకల్పంతో విద్యా రంగ అభివృద్ధికి మహాదేవపూర్ గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ హసీనా బాను తెలిపారు.